- అమెరికాలో మరో తెలుగు విద్యార్థి మృతి
- జార్ఖండ్ సీఎంగా చంపయీ సొరేన్ ప్రమాణం
- కోటాలో మరో బీటెక్ విద్యార్థి బలవన్మరణం
- పైరేట్ల నుంచి మరో నౌకను రక్షించిన భారత నేవీ
- పరువునష్టం చట్టాన్ని కొనసాగించాలి: లా కమిషన్

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA




రాజకీయాల్లోకి తమిళనటుడు విజయ్

'తమిళ వెట్రి కళగం' పేరుతో కొత్త పార్టీ

› 7


శనివారం SATURDAY 3.2.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12 + 4 Pages: 12 + 4 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 239 ‖ వెల (Price) రూ.6.50 | అష్టమి

శనివారం, సూర్యోదయం: 6-48, సూర్యాస్తమయం: 6-12. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం హేమంత రుతువు పుష్య మాసం కృష్ణ పక్షం తిథి: అష్టమి సాయంత్రం 5-21 వరకు. నక్షత్రం: విశాఖ పూర్తి. వర్జ్యం: ఉదయం 11-53 నుంచి పగలు 1-34 వరకు. రాహుకాలం: ఉదయం 9-39 నుంచి ఉదయం 11-04 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-48 నుంచి ఉదయం 7-34 వరకు. అమృతకాలం: రాత్రి 10-01 నుంచి రాత్రి 11-43 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




## కాంగ్రెస్ పనైపోయింది

ఆ పార్టీకి దేశవ్యాప్తంగా 40 సీట్లొస్తే ఎక్కువ

గతంలో గెలిచిన స్థానాల్లోనూ ఈసారి ఓటమే

మోదీని ఓడించే దమ్ము కాంగ్రెస్‌కు ఉన్నదా?

వేషగాళ్లు ఊళ్లు పట్టుకొని తిరుగుతున్నారు

రాహుల్ ఓ వలస పక్షి.. అలా వచ్చి పోతుంటడు

ఆయనది న్యాయ్‌యాత్ర కాదు.. ఫొటోషూట్

కాంగ్రెస్‌పై బెంగాల్ సీఎం మమత ధ్వజం › 7



## 40% కమీషన్ రాజ్‌ను మించిపోయాం

కాంగ్రెస్ పాలనలో అవినీతి కట్టలు తెంచుకొన్నది

నేనిలా మాట్లాడితే, చెడ్డవాడిగా ముద్ర వేస్తారు

అయినా సరే.. నేను చెప్తున్నది ముమ్మాటికీ నిజం

సొంత పార్టీపై కర్ణాటక కాంగ్రెస్ నేత, బీ శివరాము సంచలన ఆరోపణలు › 7

# ఇక్కడ ఏమార్చి.. ఢిల్లీలో రాసిచ్చి

మినిట్స్ సాక్షిగా దొరికిపోయిన రేవంత్ ప్రభుత్వం



### దూద్ కా దూద్.. పానీ కా పానీ..!

రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని డొల్ల వాదనలు చేసినా, ఎంతగా సమర్థించుకున్నా.. నిజం మరోసారి తేటతెల్లమైంది. కృష్ణా ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించేందుకు రేవంత్ సర్కారు ఓకే చెప్పిందని మరోమారు స్పష్టమైంది. ప్రాజెక్టులు అప్పగించలేదంటూ బయట ఎన్ని బీరాలు పలికినా.. కృష్ణా నీటి యాజమాన్య బోర్డు ముందు మాత్రం అప్పగింతకు సమ్మతించినదన్నది వాస్తవం. గురువారం జరిగిన సమావేశానికి సంబంధించిన మీటింగ్ మినిట్స్‌ను కేఆర్‌ఎంబీ తాజాగా విడుదల చేయడంతో రేవంత్ సర్కారు అడ్డంగా దొరికిపోయింది. విద్యుత్తు ప్రాజెక్టుల అప్పగింతపై మాత్రమే తమకు అభ్యంతరముందంటూ చేతులు దులిపేసుకున్నది. దాంతో శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఔట్‌లెట్లను కేఆర్‌ఎంబీకి అప్పగించడానికి రేవంత్ సర్కార్ పరోక్షంగా అంగీకారం తెలిపినట్టయ్యింది.



కేఆర్‌ఎంబీ నిర్ణయాల వల్ల తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై శుక్రవారం ఢిల్లీలో జల్‌శక్తి మంత్రి షెకావత్‌కు లేఖ అందజేస్తున్న బీఆర్‌ఎస్ ఎంపీలు

## ప్రాజెక్టుల అప్పగింత ప్రమాదకరం

ఈ తెలంగాణ వ్యతిరేక చర్యను అడ్డుకుంటాం

పార్లమెంట్‌లోనూ ఈ సమస్యను లేవనెత్తుతాం

ఈ అంశంపై కేంద్రం పునరాలోచించాలి

బీఆర్‌ఎస్ ఎంపీల స్పష్టీకరణ.. కేంద్రమంత్రికి లేఖ › 2

## కేఆర్‌ఎంబీకి అప్పగిస్తే నల్లగొండకు నీళ్లెట్ల?



ప్రాజెక్టులే మన చేతిలో లేకుంటే, శ్రీశైలంలో జల విద్యుదుత్పత్తి జరుగకపోతే.. సాగర్‌కు నీళ్లొస్తయా? సాగర్‌కు నీళ్లు రాక పోతే ఏఎమ్మార్పీ ప్రాజెక్టు నడుస్తుందా? సాగర్ ఎడమ కాల్వకు నీళ్లొస్తయా? కేఆర్ ఎంబీకి ప్రాజెక్టులను అప్పగిస్తే నల్లగొండ జిల్లాకు తీరని ద్రోహం చేసినట్టే.

\- హరీశ్‌రావు

› 5

## కృష్ణా ప్రాజెక్టుల అప్పగింతకు పరోక్ష అంగీకారం

### విద్యుత్తు ప్రాజెక్టులపై మాత్రమే అభ్యంతరమన్న రాష్ట్రం

### కేఆర్‌ఎంబీ సమావేశం మినిట్స్‌తో మరోసారి తేటతెల్లం

హైదరాబాద్, ఫిబ్రవరి 2 (నమస్తే తెలంగాణ): విద్యుత్తు ప్రాజెక్టులు మినహా కృష్ణా ప్రాజెక్టుల ఔట్‌లెట్లను కేఆర్‌ఎంబీకి అప్పగించేందుకు రేవంత్‌రెడ్డి సర్కారు ఓకే చెప్పిందని మరోసారి స్పష్టమైంది. కేఆర్‌ఎంబీ తాజాగా విడుదల చేసిన మీటింగ్ మినిట్స్‌లో ఈ విషయం స్పష్టంగా తేలిపోయింది. నాగార్జునసాగర్ డ్యామ్ ఉదంతంపై జనవరి17న ఇరు రాష్ట్రాలతో కేంద్ర జల్‌శక్తిశాఖ నిర్వహించిన ప్రత్యేక సమావేశానికి కొనసాగింపుగా ఇరు రాష్ట్రాల ఈఎన్సీలతో కేఆర్‌ఎంబీ గురువారం సమావేశం నిర్వహించింది. అందులో శ్రీశైలం, సాగర్ ప్రాజెక్టులకు సంబంధించి 15 ఔట్‌లెట్లను బోర్డుకు అప్పగించేందుకు రెండు రాష్ట్రాలు అంగీకారం తెలిపాయి. ఈ మేరకు కేఆర్‌ఎంబీ మినిట్స్‌లో నమోదు చేసి శుక్రవారం విడుదల చేసింది.

**కేఆర్‌ఎంబీ మినిట్స్‌లోని అంశాలు**

- ప్రాజెక్టుల అప్పగింతకు తెలంగాణ ప్రభుత్వం పలు షరతులను విధిస్తూ కేంద్ర జల్‌శక్తిశాఖకు లేఖ రాసింది. ఆ లేఖను బోర్డు చైర్మన్ శివనందన్‌కుమార్‌కు సమావేశంలో › 2వ పేజీలో

### ప్రాజెక్టులు అప్పగించలె.. కానీ బోర్డే చూస్తది!

ఈఎన్సీ మురళీధర్ వెల్లడి

షరతులను స్పష్టంచేశాం

పత్రికల్లో తప్పుడు కథనాలు

ప్రిన్సిపల్ సెక్రటరీ బొజ్జా

సర్కారు చర్యను సమర్థించేందుకు ఆపసోపాలు › 2

## 15 మంది బలైనా స్పందించరా?

ప్రజాభవన్ ముందే ఆటో తగలబెట్టుకున్నా కనికరించరా?

ఉపాధి కోల్పోయిన ఆటోడ్రైవర్లకు నెల నెలా రూ. 10 వేలు ఇవ్వాలి

మృతుల కుటుంబాలకు 10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి

సీఎంకు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ



హైదరాబాద్, ఫిబ్రవరి 2 (నమస్తే తెలంగాణ): ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలకు ఇకనైనా అడ్డుకట్ట వేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు డిమాండ్ చేశారు. 15 మంది ఆత్మహత్య చేసుకున్నా ప్రభుత్వం స్పందించదా? అని మండిపడ్డారు. పూట గడవక ఓ ఆటోడ్రైవర్ ఆటోను ప్రజాభవన్ ముందే తగలబెట్టుకున్నా కనికరించరా? అని నిలదీశారు. వెంటనే ప్రభుత్వం స్పందించాలని, ప్రతి ఆటోడ్రైవర్ కుటుంబానికి రూ.10 వేలు ఆర్థికసాయం అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు. ఆ లేఖ సారాంశం యథావిధిగా.. › 3వ పేజీలో



నారాయణపేట జిల్లా జాజాపూర్‌లో పంచాయతీ కార్యాలయం ఎదుట రోడ్డుపై బైఠాయించిన పింఛన్‌దారులు

## నెల పింఛన్ కోసం నిరసించెన్!

### రోడ్డెక్కిన ఆసరా పింఛన్ దారులు

### రహదారిపై గంటపాటు ట్రాఫిక్ జామ్

నారాయణపేట, ఫిబ్రవరి 2 : జనవరి నెల ఆసరా పింఛన్లు అందక లబ్ధిదారులు రోడ్డెక్కారు. ఈ ఘటన శుక్రవారం నారాయణపేట జిల్లా జాజాపూర్ గ్రామంలో చోటుచేసుకున్నది. ప్రభుత్వం ఆలస్యంగా ఇవ్వడం, పోస్టాఫీస్‌లో బీపీఎంను తొలగించడం వంటి సమస్యతో పింఛన్లు అందకపోవడంతో నిరసన వ్యక్తం చేశారు. స్థానిక › 2వ పేజీలో



› 7

## దేశాన్ని విభజించండి!

దక్షిణాదిని ప్రత్యేక దేశంగా ప్రకటించండి

కాంగ్రెస్ ఎంపీ డీకే సురేశ్ వివాదాస్పద వ్యాఖ్యలు

ఎథిక్స్ కమిటీ విచారణకు బీజేపీ డిమాండ్

సురేశ్ వ్యాఖ్యలను సహించబోమన్న ఖర్గే



› 7

## బీజేపీ ఈవీఎంల ట్యాంపరింగ్

చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో రిగ్గింగే రుజువు

కమలం పార్టీ అక్రమాలను ఐక్యంగా ఎదుర్కోవాలి

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పిలుపు

ఈడీ విచారణకు ఐదోసారి కేజ్రీవాల్ గైర్హాజరు

## రైల్వే ఉద్యోగాలన్నీ ఉత్తరాది వారికే!



- రాత పరీక్షలన్నీ హిందీ, ఇంగ్లిష్‌లోనే
- తెలుగు యువతకు తీవ్ర అన్యాయం
- ఎంత మొత్తుకున్నా స్పందించని కేంద్రం

హైదరాబాద్ సిటీబ్యూరో, ఫిబ్రవరి 2 (నమస్తే తెలంగాణ): రైల్వే ఉద్యోగాల భర్తీలో కేంద్ర ప్రభుత్వం చాలా ఏండ్ల నుంచి తెలుగు రాష్ట్రాల యువతకు తీవ్ర అన్యాయం చేస్తున్నది. దేశంలో అత్యున్నత సర్వీసులైన ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ లాంటి ఉద్యోగాల భర్తీకే 13 ప్రాంతీయ భాషల్లో రాత పరీక్షలు నిర్వహిస్తుంటే.. రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్‌ఆర్‌బీ)ల ద్వారా భర్తీచేసే ఉద్యోగాలకు మాత్రం కేవలం ఇంగ్లిష్, హిందీ భాషల్లోనే పరీక్షలు నిర్వహిస్తున్నారు. దీంతో ఆ ఉద్యోగాలన్నీ ఉత్తరాదివారికే లభిస్తున్నాయి. రైల్వే ఉద్యోగాల్లో స్థిరపడాలన్న తెలుగు యువత ఆశలు › 5వ పేజీలో



## 10న ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్?

### రేపు రాష్ట్ర క్యాబినెట్ సమావేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 2 (నమస్తే తెలంగాణ): త్వరలో అసెంబ్లీని సమావేశపరచి, వార్షిక బడ్జెట్‌ను ప్రతిపాదించాలని భావిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అందుకు సన్నాహకంగా ఆదివారం మంత్రిమండలి సమావేశం నిర్వహించనున్నది. ఈ భేటీ సచివాలయంలోని ఆరో అంతస్థులో జరుగనున్నట్టు సీఎస్ శాంతికుమారి శుక్రవారం సమాచారం అందించారు. బడ్జెట్ పద్దుకు ఆమోదం, సమావేశాలు ఎప్పటి నుంచి, ఎప్పటి వరకు › 2వ పేజీలో

## 130 కోట్లా.. రాష్ట్ర భవిష్యత్తా?



దామగుండం సమస్యపై శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పర్యావరణవేత్తలు కే పురుషోత్తంరెడ్డి, బీవీ సుబ్బారావు, నరసింహారెడ్డి

నది పునరుజ్జీవం అంటే దానిని ఆసాంతం కాపాడటం. ఓ వైపు మూసీ పునరుజ్జీవం గురించి గొప్పగా చెప్తూ.. మరోవైపు నది జన్మస్థానాన్ని ప్రమాదంలో పడేయడం ఏమిటి? నది పునరుజ్జీవమంటే గర్ల్‌ఫ్రెండ్‌తో వెళ్లేలా పార్కులు నిర్మించడం కాదు. స్వచ్ఛమైన నీరు, చేపలు, ఇతర జంతువులతో జల, జీవవైవిధ్యాన్ని కాపాడటం.




**ఏది ముఖ్యమో ప్రభుత్వం తేల్చుకోవాలి**

- రాడార్ కేంద్రంతో పర్యావరణానికి ముప్పు
- పెను ప్రమాదంలో తెలంగాణ జీవ వైవిధ్యం
- గంగాకు ఒక న్యాయం.. మూసీకి మరొకటా?
- పునరుజ్జీవం అంటే నదిని ఆసాంతం కాపాడాలి
- దామగుండంపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- రాష్ట్ర ప్రభుత్వానికి పర్యావరణవేత్తల డిమాండ్

హైదరాబాద్, ఫిబ్రవరి 2 (నమస్తే తెలంగాణ): వికారాబాద్ జిల్లా దామగుండంలో నేవీ రాడార్ స్టేషన్‌ను నిర్మిస్తే తెలంగాణ జీవ వైవిధ్యం ప్రమాదంలో పడుతుందని పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో అనంతగిరి, ఆదిలాబాద్, › 3వ పేజీలో





